'రైతు నేస్తం'ను సద్వినియోగం చేసుకోవాలి

■ నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కడెం, మార్చి 6: రైతునేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుతో కలిసి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు వేదికలను వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థలకు అనుసంధానం చేస్తూ రైతు నేస్తం పేరిట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం వర్చువల్ ద్వారా ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సందేశాలను ఆదర్శ రైతుల అనుభవాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్థానిక రైతులతో కలిసి కలెక్టర్, ఎమ్మెల్యే తిలకించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక సాగు రంగానికి అనుసంధానం చేస్తూ రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతునేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. సాగు పెట్టుబడులను తగ్గించుకోవడం, నూతన వంగడాల తయారీ, అధిక దిగుబడులను సాధించేందుకు పాటించాల్సిన పద్ధతులపై సలహాలు, సూచనలు, మెళకువలు తెలుసుకునేందుకు రైతు నేస్తం దోహదపడుతుందని సూచించారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

పంటమార్పిడిపై దృష్టి పెట్టాలి: ఎమ్మెల్యే

రైతులు సేంద్రియ వ్యవసాయం, పంటమార్పిడిపై ప్రత్యేక దృష్టి పెట్టాని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయాల్లో రైతులు నష్టపోతున్న నేపథ్యంలో, ప్రభుత్వం అన్ని రకాల పంటలకు బీమా వర్తింపజేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. వచ్చే వానకాలం సీజన్ నుంచి పంట బీమా పథకాన్ని అమలు చేయనుందని వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, డీఆర్డీవో విజయలక్ష్మి, ఎంపీపీ అలెగ్జాండర్, ఏవో సంధ్యారాణి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మల్లేశ్ పాల్గొన్నారు.

కుంటాల, మార్చి 6 : రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా కుంటాల మండల కేంద్రంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్క గజ్జారాం, ప్రోగ్రాం ఇన్‌చార్జి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హన్మండ్లు, వ్యవసాయాధికారి సోమ లింగా రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్, నాయకులు జుట్టు లక్ష్మణ్, గొనె గజ్జారాం, యూనుస్, రాకేశ్, ఖైంసా, కుభీర్, కుంటాల మండలాల ఏవోలు, ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.

సారంగాపూర్, మార్చి 6: మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో బుదవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ ఆడే సవితబాయి, ఏడీఏ వినయ్ బాబు, ఏవో రాజశేఖర్‌రెడ్డి, వసంత్‌రావు, ఏఈవోలు, ఆయా గ్రామాల రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం

■ నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

సారంగాపూర్/లక్ష్మణచాంద/మామడ, మార్చి 6: కేంద్ర ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్నదని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సారంగాపూర్, లక్ష్మణచాంద మండల కేంద్రాలతో పాటు మామడ మండలంలోని కొరిటికల్ జిల్లా పరిషత్ సెంకడరీ పాఠశాలల్లో పీఎంశ్రీ పథకం ద్వారా రూ. 13.50లక్షల చొప్పున నిధులతో నూతనంగా చేపట్టనున్న సైన్స్‌ల్యాబ్‌కు భూమి పూజ చేశారు. సారంగాపూర్‌లో మైనార్టీ గురుకులంలో రూ. 50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, బూరుగుపెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పులిమడుగు గ్రామానికి నేషనల్ హైవే నుంచి రూ.కోటీ 95 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి కోసం పీఎంశ్రీ నిధులు మంజూరు చేసి అదనపు గదులు, ప్రహరీ, సీసీరోడ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించి రూపురేఖలు మారుస్తున్నదన్నారు. డీఈవో రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీదేవి, హెచ్ఎం విజయ, ఎంపీటీసీ సామల పద్మ, బీజేపీ మండలాధ్యక్షుడు కరిపె విలాస్, నాయకులు వడ్డె రాజేందర్‌రెడ్డి, శ్రావణ్ కుమార్, చంద్రప్రకాశ్ గౌడ్, నారాయణ, సాహెబ్‌రావు, భీమలింగం, శేఖర్, వీరయ్య , లక్ష్మణచాందలో డీఈవోతో పాటు ఎంఈవో మధుసూదన్, ఎంపీడీవో రాంప్రసాద్, మామడ మండలంలో డీఈవోతో పాటు ఎంపీడీవో సుశీల్‌రెడ్డి, తహసీల్దార్ సుధాకర్, ఎంపీవో గోవర్ధన్, ఎంపీటీసీ చరణ్యజాలం, నాయకులు బాపురెడ్డి , కొండ్ర రాజారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, చిన్నారెడ్డి, చక్రపాణి, హేమ్లానాయక్ తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

భూమేశ్‌కు స్వామి వివేకానంద అవార్డు

కడెం, మార్చి 6: జననీ జన్మభూమి స్టూడెంట్స్ సూసైడ్స్ అండ్ క్రైమ్స్ ఎరాడికేషన్ సొసైటీ (జేజేఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కొమురవెల్లి భూమేశ్‌కు స్వామి వివేకానంద అవార్డు దక్కింది. ఈ నెల 3వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన బహుజన సాహిత్య అకాడమీ 7వ జాతీయ మహాసభల్లో జాతీయ పురస్కారాల ప్రదానోత్సావంలో భాగంగా అవార్డు దక్కినట్లు తెలిపారు. గత ఆరేండ్లుగా విద్యార్థులు, యువత ఆత్మహత్యల నిర్మూలన కోసం సొసైటీని ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు , ఆయన సేవలను గుర్తించినట్లు తెలిపారు. ఈ పురస్కారాన్ని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తన సొసైటీ ద్వారా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ఆత్మహత్యల నిర్మూలనకు కృషి చేస్తానని అన్నారు. అవార్డు పొందిన భూమేశ్‌ను స్థానికులు అభినందించారు.

అవార్డు అందుకుంటున్న భూమేశ్

నిరుపేదలకు ఉపాధి ఆసరా

దస్తురాబాద్,మార్చి 6 : నిరుపేద కుటుంబాలకు ఉపాధి హామీ పథకం ఎంతో ఆసరా అవుతున్నదని ఎంపీడీవో రమేశ్ అన్నారు. మండలంలోని ఆకొండపేట గ్రామంలో జరు గుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. మాస్టర్లను తనిఖీ చేసి, ఫొటో క్యాప్చర్‌పై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి దేవేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ గంగారాజం, టీచర్ రాజమణి ఉన్నారు.

సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కుంటాల, మార్చి 6: ప్రభుత్వం అందిస్తున్న గృహజ్యోతి, మహాలక్ష్మీ పథకాలకు అర్హులు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని ఎంపీపీ అప్క గజ్జారాం సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సేవా కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించి, పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఎంపీడీవో రహీం, నాయకులు గుద్దేటి నర్సయ్య, సాయన్న, లతీఫ్, సిబ్బంది ఉన్నారు.

జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్‌లో సత్తా చాటిన విద్యార్థి

ముధోల్, మార్చి 6: మండల కేంద్రంలోని రబీంద్ర పాఠశాలకు చెందిన విద్యార్థిని ఉమామహేశ్వరి(9వ తరగతి) మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌లో 2వ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సాయినాథ్ తెలిపారు. ఇందుకు గాను డీఈవో విద్యార్థినిని అభినందించినట్లు వెల్లడించారు. పాఠశాలలో విద్యార్థినిని ఉపాధ్యాయులు, సిబ్బంది శాలువాతో సన్మానించారు. పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, తదితరులున్నారు.

విద్యార్థినిని అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

భక్తులకు ఇబ్బందుల్లేకుండా చూడండి

ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఎస్పీ గంగారెడ్డి

దస్తురాబాద్,మార్చి 6: మహాశివరాత్రి సందర్భంగా గొడిసేర్యాల గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకుంటున్నామని డీఎస్పీ గంగారెడ్డి తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని బుధవారం ఆయన సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. సీఐ,ఎస్‌లకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా, అన్ని రకాలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు లక్ష్మణ స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఖానాపూర్ సీఐ మోహన్, ఎస్ఐ యాసీర్ అరాఫత్ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

భైంసా, మార్చి 6: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్ అన్నారు. బుధవారం భైంసా పట్టణంలో గణేశ్ నగర్ మున్నురుకాపు సంఘ భవనంలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నారీశక్తివందన్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ముద్ర రుణాలు, శిశు కిషోర్ యువ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణ రెడ్డి, నాయకులు గోపాల సరడా, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తలోడ్ శ్రీనివాస్, భైంసా ఎంపీపీ అబ్దుల్ రజాక్, బీజేపీ భైంసా పట్టణాధ్యక్షుడు ఏనుపోతుల మల్లేశ్, శక్తివందన్ కార్యక్రమ ఇన్‌చార్జి రావుల సువర్ణా పోశెట్టి, కౌన్సిలర్లు అనిత, బాలాజీ సూత్రావే, బీజేపీ మహిళా మోర్చా భైంసా మండల అధ్యక్షురాలు సిరం సుష్మా రెడ్డి, నాయకులు గాలి రవి, దిలీప్, మాణిక్, తూమోల్ల దత్తాత్రి, వడ్నప్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

భైంసా, మార్చి 6: మైనార్టీ గురుకుల పాఠశాలలో పనిచేస్తూ ఉద్యోగాలు సాధించిన రవి, అబ్దుల్ రఫీక్, కశిఫ్‌లను బుధవారం పూలమాల, శాలువాతో సత్కరించారు. స్టాఫ్ నర్స్‌గా విధుల్లో చేరిన దీప్తిని కూడా శాలువాతో సన్మానించారు. ప్రిన్సిపాల్ జబ్బార్, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

ఖానాపూర్, మార్చి 6: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా చిన్న సత్యం సూచించారు. పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. పాఠశాలలో సౌకర్యాలు, అందిస్తున్న భోజనంపై ఆరా తీశారు. పౌష్టికాహార లోపం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. నాయకులు పరిమి సురేశ్, షబ్బీర్ పాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌లో కడెం విద్యార్థుల ప్రతిభ

కడెం, మార్చి 6: జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ మంగళవారం జిల్లాకేంద్రంలో నిర్వహించగా, కడెం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారు. జిల్లాకేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఈ పోటీల్లో కడెం జడ్పీ పాఠశాల విద్యార్థులు 'న్యూ ఫార్మింగ్ సిస్టం ఇన్ ఫారెస్ట్ ఏరియా' అనే అంశంలో కన్సోలేషన్ బహుమతికి ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ ప్రదర్శనలో పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులు రామ్‌సాగర్, సూర్యతేజ, షాహిద్ తయారు చేసి బహుమతికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం కడెం జడ్పీ పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులున్నారు.

సోన్, మార్చి 6: మండలంలోని గంజాల్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో మొదటి స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేశ్‌బాబు తెలిపారు. భేటీ బచావో భేటీ పడావో అనే అంశంపై నిర్వహించిన ప్రదర్శనలో విద్యార్థిని సంజన ప్రదర్శనను ఎంపిక చేశారని తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రథమస్థానం నిలిచిన విద్యార్థినిని బుధవారం పాఠశాలలో ఘనంగా అభినందించారు. ఉపాధ్యాయులు సవిత, రత్నమాల, రమీల, ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న సిబ్బంది

లయన్స్ క్లబ్ రీజియన్ కాన్ఫరెన్స్

నిర్మల్ టౌన్.మార్చి 6: నిర్మల్ జిల్లా కేంద్రంలోని సాగర్ కన్వెన్షన్ హాలులో బుధవారం లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 రీజినల్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరక్టర్ శ్రీ బాబూరావు, గవర్నర్ బసవేశ్వర్‌రావు హాజరయ్యారు. రీజియన్ పరధిలోని 13 క్లబ్‌లు పాల్గొన్నాయి. క్లబ్‌ల ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పలువురిని సన్మానించారు. నిర్వాహకులు జనార్దన్ రెడ్డి, శ్యాంకుమార్, నవీద్ అహ్మద్, నర్సయ్య, పురుషోత్తం రా వు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వార్షికోత్సవం

కుంటాల, మార్చి, 6: మండలంలోని ఓలా విఠలేశ్వర ఆలయ వార్షికోత్సవాలు మూడు రోజులుగా నిర్వహి స్తుండగా, ఆఖరి రోజు వివిధ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ఉత్సవాలకు బీఆర్ఎస్ నాయకుడు, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేశ్ గుప్తా హాజరయ్యారు.

న్యాయవాద వృత్తి విలువైనది

దస్తురాబాద్,మార్చి 6: సమాజంలో న్యాయవాద వృత్తి ఎంతో విలువైనదని ఖానాపూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి జితిన్ కుమార్ అన్నారు. మండలంలోని రేవోజిపేట గ్రామానికి చెందిన న్యాయవాదులు బొమ్మెన గోవర్ధన్, ముడికే శ్రీలత యాదవ్ బుధవారం ఖానాపూర్ జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి జితిన్ కుమార్ ఆధ్వర్యంలో సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా వారికి జడ్జి పలు సూచనలు చేశారు. వారిని అభినందించారు. న్యాయవాది వృత్తిలో ద్విగిజయంగా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.

ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

కుభీర్, మార్చి 6: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో పురాతన గంగమ్మ ఆలయ పునర్నిర్మాణానికి బుధవారం మండల బీఆర్ఎస్ నాయకులు కాలనీ వాసులతో కలిసి భూమిపూజ చేశారు. దాతల సహకారంతో నిర్మించే ఈ ఆలయానికి విరాళాలు అందించాలని కాలనీ వాసులు కోరారు. నాయకులు గోనె కళ్యాణ్, విజయ్, సంతోష్, దొంతుల లింగన్న, బాబు, సాయినాథ్, కనకయ్య, మున్నూరుకాపు సంఘం మండలాధ్యక్షుడు సిద్ధంవార్ వివేకానంద, విఠల్, గోరేకర్ సంతోష్, సంబాజీ పాల్గొన్నారు.

విద్యార్థినులకు అభినందన

భైంసా, మార్చి, 6 : భేటీ బచావో.. భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యాశాఖ నిర్వహించిన జిల్లా స్థాయి విజ్ఞాన మేళాలో శిశు మందిర్ కిసాన్ గల్లీ పాఠశాలకు చెందిన విద్యార్థినులు శృతి, సుకృత ప్రతిభ చూపారు. వీరు ద్వితీయ స్థానంలో నిలవడంతో బుధవారం వారిని ఉపాధ్యాయులు అభినందించారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

కూలీల సంఖ్యను పెంచాలి

దస్తురాబాద్,మార్చి 6: ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీవో రమేశ్ సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. నర్సరీలను పకడ్బందీగా నిర్వహించాలని, నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలను పెంచాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీవో రవి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవ హంగామా

నృత్యం చేస్తున్న చిన్నారులు

మాట్లాడుతున్న చైర్మన్ నరేందర్ రెడ్డి

భైంసా, మార్చి 6: పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు బుధ వారం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు పలు సూచన లు చేశారు. పోటీ పరీక్షల్లో పాల్గొని ప్రతిభ చూపిన వి ద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయు లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ పట్టణంలోని వశిష్ట డిగ్రీ కళాశాల వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. అసిస్టెంట్ ప్రొఫెసర్ నీత, ఎస్ఐ రవి, డాక్టర్ రమణా గౌడ్, పద్మనాభ గౌడ్, డైరెక్టర్ సత్యనారాయణ గౌడ్, కార్యదర్శి సరోత్తం రెడ్డి, ప్రిన్సిపాల్ అఖిలేష్ సింగ్ ఉన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

అందుబాటులోకి కార్పొరేట్ వైద్యం

■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఖానాపూర్, మార్చి 6: ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పేర్కొన్నారు. పట్టణంలోని సుంధుశ్రీ మల్టీ స్పెషాలిటీ ప్రైవేట్ దవఖానను బుధవారం ప్రారంభించారు. దవఖానలో సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోష్, కౌన్సిలర్ తొంటి శ్రీనివాస్, నాయకులు సురేశ్, శంకర్, షబ్బీర్ పాషా, దయానంద్, రమేశ్, దవఖాన ఇన్‌చార్జి కొప్పుల లక్ష్మణ్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

కుష్టు నివారణకు చర్యలు తీసుకోవాలి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో ధన్‌రాజ్

నిర్మల్ చైన్‌గేట్, మార్చి6: కుష్టు వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో ధన్‌రాజ్ అన్నారు. నిర్మల్ లోని పాత జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో కుష్టు వ్యాధి సర్వే పై సిబ్బందికి బుధవారం శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి 24 వరకు కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి రాజేందర్, ప్రోగ్రాం అధికారి రవీందర్‌రెడ్డి, డీపీఎంవో రాజేశ్వర్ పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

భైంసాటౌన్, మార్చి 6: మండలంలోని మహాగాం గ్రామంలో కొత్తగా నిర్మించిన త్రయంబకేశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం బుధవారం కనుల పండువగా సాగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఆలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణలోని అన్ని ఆలయాల్లో దీపధూప నైవేద్యానికి ఇబ్బంది కలగకుండా పెద్ద ఎత్తున నిధులు కేటాయించినట్లు గుర్తు చేశారు. మాజీ ఎంపీపీ రాజేశ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాయినాథ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రం తనిఖీ

కడెం, మార్చి 6: ఇంటర్మీడియెట్ పరీక్షల పరిశీలనకు బుధవారం డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ (డీఈసీ) పరుశురాం హాజరై పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు మ్యాథ్స్ (బీ), జువాలజీ పరీక్షలను బుధవారం నిర్వహించారు. ఈ పరీక్షలకు 207 మంది హాజరు కాగా, ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ సరిత, డిపార్ట్‌మెంట్ అధికారి మోహన్ తెలిపారు. ఆయనతో పాటు సిబ్బంది రవికిరణ్, తదితరులున్నారు.

410 మంది విద్యార్థుల గైర్హాజరు

నిర్మల్ అర్బన్, మార్చి 6: నిర్మల్ జిల్లాలోని 23 పరీక్షా కేంద్రాల్లో బుధవారం ఇంటర్ ఫస్టియర్ గణితం, జంతుశాస్త్రం, చరిత్ర పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 410 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా నోడల్ అధికారి పరుశురాం తెలిపారు. మొత్తం 6313 మందికి 5903 మంది విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు ఉండాలి

దస్తురాబాద్,మార్చి6 : ప్రతి వాహనదారుడు పూర్తి ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని ఎస్ఐ యాసీర్ అరాఫత్ అన్నారు. మండలంలో వాహనాలను తనిఖీ చేసి, ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు. మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు.వాహనదారుడు లైస్సెన్స్‌ను కల్గి ఉండాలన్నారు.ద్విచక్ర వాహనా దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు.రోడ్డు నిబంధనలు ఉల్లంగించిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అజాగ్రత్తగా డ్రైవింగ్ చేయవద్దు అని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలిసు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సప్తాహం

ముధోల్, మార్చి, 6: మండల కేంద్రం లోని పశుపతినాథ్ శివాలయంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సప్తాహ నాలుగో రోజు కొనసాగింది. భక్తులు పాల్గొన్నారు.

ఇసుక లారీ పట్టివేత

కుంటాల, మార్చి 6: మండలంలోని అర్లి ఎక్స్‌రోడ్డు వద్ద అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఒక లారీని ఎస్ఐ రజనీకాంత్ పట్టుకొని తమకు అప్పగించినట్లు తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్ అన్నారు. సంబంధిత వాహనానికి రూ. 50 వేల జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.

కొయ్యబొమ్మల పరిశ్రమ సందర్శన

నిర్మల్ అర్బన్, మార్చి 6: నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు బుధవారం స్థానిక కొయ్యబొమ్మల పరిశ్రమను సందర్శించారు. పొనికి కర్రతో కళాకారులు అందమైన బొమ్మలను తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. వీటి అమ్మకాలు, ఎగుమతులపై మేనేజర్‌ను అడిగి తెలుసుకున్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అతిక్ బేగం, అధ్యాపకులు అఫ్రిన్, సనా, సాదియా, నుశ్రత్, సైష్ట, మున్నావార్ తదితరులున్నారు.

ఘనంగా శివాలయ వార్షికోత్సవం

నిర్మల్ అర్బన్, మార్చి 6: స్థానిక గాంధీచౌక్‌లోని కాల్వగడ్డ శివాలయ ప్రథమ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి అభిషేకం, యజ్ఞం చేశారు. అన్నదానం నిర్వహించారు. కౌన్సిలర్లు మేడారం అపర్ణ, ఎడిపెల్లి నరేందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేడారం ప్రదీప్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుం